రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కామారెడ్డి నియోజకవర్గంలో ప్రచారానికి వెళ్లేందుకు సిద్ధమైన పిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో ఆయన రోడ్డు మార్గాన కామారెడ్డికి వెళ్లడంతో సభలకు ఆలస్యమైంది. రాత్రి 7 గంటలకు సభలు ప్రారంభమయ్యాయి. ఏడు గంటలకు బిక్కనూరు, ఎనిమిది గంటలకు రాజంపేట, తొమ్మిది గంటలకు చిన్న మల్లారెడ్డి సభల్లో ఆయన ప్రసంగించారు.

నేడు ప్రియాంక గాంధీ ప్రచారం

ఎఐసిసి అగ్రనేత ప్రియాంక గాంధీ ఆదివారం ఖానాపూర్, అసిఫాబాద్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. నాందేడ్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 10.30కు చేరుకోనున్నారు. అక్కడ గంటసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుంచి 12 గంటలకు అసిఫాబాద్‌కు రానున్నారు. నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం లంబాడ తండాలో మహిళలతో కలిసి ఆరు గ్యారెంటీలపై ప్రచారం చేయనున్నారు. అక్కడి మహిళలతో కలిసి గిరిజనుల ప్రత్యేక వంటకాలు చేయనున్నారు. మహిళలతో కలిసి ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేయనున్నారు. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు అసిఫాబాద్ నుంచి నాందేడ్ వెళ్లనున్నారు.

ప్రభుత్వ వాహనాలు వాడొద్దు

- ఇసి ఆదేశాలు

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

ఎన్నికల ప్రచారంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఎవ్వరూ ప్రభుత్వ అధికారిక వాహనాలను వినియోగించరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులకు కూడా ఇవి వర్తిస్తాయని స్పష్టం చేశారు. అలాంటి ఫిర్యాదులు ఏవైనా తమ దృష్టికి వస్తే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తాము అనుమతించిన వాహనాలకంటే ఎక్కువ వినియోగిస్తే వాటిని సీజ్ చేస్తామని చెప్పారు. ఎన్నికల ఏర్పాట్లన్నీ వేగంగా జరుగుతున్నాయనీ, 74 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ యంత్రాలను రాండమ్‌గా తనిఖీలు చేస్తున్నామన్నారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు 22,254 అనుమతులు ఇచ్చామనీ, సీ-విజిల్ ద్వారా 5,183 ఫిర్యాదుల అందాయని తెలిపారు. తనిఖీల్లో రూ.214 కోట్ల నగదు పట్టుబడిందన్నారు. ఆయా పార్టీల స్టార్ క్యాంపెయినర్ల జాబితాకు అనుమతులు ఇచ్చినట్టు చెప్పారు. బిఎస్‌పి, బిజెపి, కాంగ్రెస్‌లో ఒక్కో పార్టీకి 40 మంది, బిఆర్‌ఎస్ 39, సిపిఎం 36 మందికి చొప్పున స్టార్ క్యాంపెయినర్లకు అనుమతి ఇచ్చామన్నారు. జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా ఎనిమిది మందికి అనుమతి ఇచ్చారు. మరికొన్ని పార్టీలకు కూడా ఈ అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు.

'విజయ సంకల్ప యాత్ర' వాహనం ప్రారంభం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ వికలాంగుల చైర్మెన్ ముత్తినేని వీరయ్య చేపట్టబోయే విజయ సంకల్ప యాత్ర వాహనాన్ని ఎంపీ ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, విజయశాంతి గాంధీభవన్‌లో శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు రూ 6వేలు పెన్షన్‌తోపాటు మరికొన్ని సంక్షేమ హామీలను మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని చెప్పారు. ఆ విషయాలను ప్రచారం చేసేందుకు ఈ యాత్ర కొనసాగుతున్నదన్నారు. ఈ సందర్భంగా ఖర్గే, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు ఫోటోలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌గౌడ్, అవుల వెంకటేష్, అర్జున్, పాల్గొన్నారు.

జగిత్యాల ప్రచారంలో ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాలలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతుగా శనివారం ఎమ్మెల్సీ కవిత రోడ్ షో నిర్వహిస్తుండగా ప్రచార వాహనంపై స్పృహ తప్పి పడిపోయారు. బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఆమెకు సపర్యలు చేశారు. అక్కడే ఉన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ కవితకు ప్రాథమిక చికిత్స అందించారు. అస్వస్థతకు గురైనా వెంటనే తిరిగి ఆమె కోలుకుని ప్రచారంలో పాల్గొన్నారు.

పద్ధతి లేని పార్టీలు.. కాంగ్రెస్, బిజెపి

- 24 గంటల ఉచిత విద్యుత్ వద్దంటున్నాయి
- మరో పదేండ్లలో రైతే రాజు అవుతాడు
- ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

సభలో మాట్లాడుతున్న కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓటనేది వజ్రాయుధమని, ఓటు వేసేముందు అభ్యర్థి గుణగణాలు, పార్టీ చరిత్ర చూసి ఓటు వేయాలని సిఎం కెసిఆర్ అన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బిఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ మాట్లాడారు. బిఆర్‌ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ రాష్ట్రం కోసం అని అన్నారు. ఓటు వేయడం ద్వారా ఐదేండ్ల మన తలరాతను మనమే నిర్ణయించుకుంటామని, అందుకే వజ్రాయుధాన్ని ప్రజలు సరైన రీతిలో వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడు వచ్చి ఎన్నికల్లో గెలిపిస్తే రాష్ట్రాన్ని ఇంకా ఏదో చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని సాధించిన బిఆర్‌ఎస్‌కు రాష్ట్ర అభివృద్ధి చేయడం తెలుసని అన్నారు. రాష్ట్రాన్ని ముంచింది కాంగ్రెస్ పార్టీయే అని, హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసి తెలంగాణలో వేల మంది ప్రాణాలు బలిగొన్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, తెలంగాణలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, రైతుబంధు, రైతు బీమా వంటి అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పద్ధతి పాడు లేని కాంగ్రెస్, బిజెపి నాయకులు.. రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వద్దని, బోర్లకు మీటార్లు పెట్టాలని పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్నారు. హెలికాప్టర్‌లో సభలకు వెళ్తుంటే ఎక్కడ చూసినా బంగారు వర్ణంలో వరి ధాన్యమే కనిపిస్తోందని, మరో పదేండ్లలో రైతులే రాజులవుతారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని తీసేస్తామని అంటున్నారని, అది లేకుంటే రైతుబంధు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా చేస్తానని, చేర్యాలకు ఇంజనీరింగ్ కళాశాల కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చేర్యాల ప్రాంతం కోసం పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన మినిస్టేడియం, పెద్ద చెరువు సుందరీకరణతో పాటు ప్రతి ఒక్కటి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చేర్యాలకు దేవాదుల, తలాపున ఉన్న మల్లన్న సాగర్సాగర్ ద్వారా తపస్పల్లి రిజర్వాయర్ నింపి శాశ్వతంగా కరువు లేకుండా చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ డిప్యూటీ సిఎం రాజయ్య, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, మాజీ ప్రభుత్వం విప్ బోడకుంట వెంకటేశ్వర్లు, జనగామ జెడ్‌పి చైర్మన్ సంపత్ రెడ్డి, చేర్యాల, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్లు, స్వరూప రాణి, జమున, చేర్యాల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై దూషణలా?

- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : నిరంజన్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బీఆర్‌ఎస్ బహిరంగ సభల్లో సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీశ్‌రావు కాంగ్రెస్ పార్టీపై దూషణలకు పాల్పడుతున్నారని పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దూషణలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. పరకాలలో కాంగ్రెస్‌నుద్దేశించి సీఎం దొకేబాజి పార్టీ అనీ, కాంగ్రెస్ మ్యానిఫెస్టోను 420 అంటూ అడ్డగోలుగా హరీశ్‌రావు మాట్లాడటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు

O.S.No. 370/2021

1) పూటుకూరు నాగవేణి, W/o రమేష్‌గుప్త, హిందూ, 58 సంII, భర్త పోషణ, ఫ్లాట్‌నెం.206, ఎస్.14-325, హోమ్స్ సాయిరాజేశ్వరి నగర్, ప్రొద్దుటూరు మరియు ఒకరు.
...వాది

Vs

4) మెంటా సూర్యప్రకాశ్‌బాబు, S/o సాంబశివరావ్ హిందూ, 46 సంIIలు, ఫ్లాట్‌నెం.207, Sunayana Heritage Manouikas Nagar, సికింద్రాబాద్, హైదరాబాద్ సిటీ, తెలంగాణా రాష్ట్రం.
...4వ ప్రతివాది

సమను

పై నెంబరు దావాను Declaring the right and title మరియు ఇతర పరిష్కారంలు కోరి 4వ ప్రతివాది అయిన నీపైన మరి కొంతమందిపైన వాదులు దాఖలు చేసివున్నారు. అట్టి దావా యందు 4వ ప్రతివాది అయిన నీకు ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల 21/12/2023వ తేదీన స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

వాయిదా తేది: 21/12/2023

//By Order of the Court//

ఎన్.వి.వరప్రసాద్
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

రికార్డు స్థాయిలో ఎన్‌టిఆర్ స్మారక నాణెం అమ్మకాలు

- మింట్ చైర్మన్ విఎస్‌ఆర్ నాయుడు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ మింట్‌లో తయారైన ఎన్‌టి రామారావు తొలి స్మారక నాణెం రెండున్నర నెలల్లో 25,000 అమ్ముడు పోవడం దేశంలోనే సరికొత్త రికార్డు అని మింట్ చీఫ్ జనరల్ మేనేజర్ విఎస్‌ఆర్ నాయుడు అన్నారు. శనివారం ఎన్‌టిఆర్ సెంటినరీ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మింట్ అధికారులు విఎస్ఆర్ నాయుడుతోపాటు శ్రీనివాస్ గండపనేడు, తానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ దేశంలో స్మారక నాణేల విడుదల 1964 నుంచి ప్రారంభమైందన్నారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ, ఆ తరువాత మహాత్మాగాంధీ తదితర మహనీయుల నాణేలను కేంద్రం విడుదల చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటి వరకు స్మారక నాణేలలో 12,000 నాణేలు రికార్డు అని, ఆ రికార్డును ఎన్‌టిఆర్ స్మారక నాణెం బ్రేక్ చేసిందని గుర్తు చేశారు. ఆగష్టు 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నాణేన్ని ఢిల్లీలో విడుదల చేశారనీ, మరుసటి రోజు 29 నుంచే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. కమిటీ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ.. ఎన్‌టిఆర్ పేరుతో ఏ కార్యక్రమం మొదలు పెట్టిన నిర్విఘ్నంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కంతంనేని రవిశంకర్, భగీరథ, విక్రమ్ పూల, దొప్పలపూడి రామ్మోహన్, మండవ సతీష్ పాల్గొన్నారు.

కెసిఆర్ అవినీతికి కేంద్రం వత్తాసు

- అందుకే కమలానికి గుడ్‌బై : విజయశాంతి

విలేకరులతో మాట్లాడుతున్న విజయశాంతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్ అవినీతిపరుడు ఆయనపై చర్యలు తీసుకుంటామని చెప్పిన బిజెపి...ఆ తర్వాత పట్టించుకోలేదని టిపిసిసి ప్రచార ప్లానింగ్ కమిటీ కో-ఆర్డినేటర్ విజయశాంతి విమర్శించారు. ఇప్పుడేమో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటై పోయాయని ఎద్దేవా చేశారు. కెసిఆర్ అవినీతి కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నదని ఆరోపించారు. కెసిఆర్‌ను గద్దెదించాలనే నా లక్ష్యం నెరవేరకపోవడంతో నేను కమలానికి గుడ్ బై చెప్పినట్టు వివరించారు. శుక్రవారం కాంగ్రెస్‌లోని చేరిన ఆమె... శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వచ్చారు. అనంతరం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి విలేకర్లతో మాట్లాడారు.

కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పాత మిత్రులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బిజెపి పెద్ద తప్పు చేయడంతోనే తాను కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు. అవినీతిపరుడైన కెసిఆర్‌ను జైల్లో వేస్తామంటూ ఆనాడు బిజెపి మాట ఇచ్చిందనీ, అందుకు నేను కాంగ్రెస్ నుంచి ఆ పార్టీలో చేరినట్టు తెలిపారు.నెలలు, సంవత్సరాలు గడిచిన కెసిఆర్‌పై చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలో బిజెపికి మెజార్టీ ఉన్నప్పటికీ కెసిఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అందుకే ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానన్నారు. ఇప్పటికే నాలుగు నెలలుగా మౌనంగా ఉన్నట్టు తెలిపారు. 'సంజయ్ అధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఆయనను ఎందుకు తీసేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఆయన్ను మారిస్తే బిజెపికి ప్రమాదం అవుతుంది' అని చెప్పినప్పటికీ మార్చారని గుర్తు చేశారు. ఇప్పటి బిజెపి నేతలకు విలువలు లేవని విమర్శించారు. ఉత్తమ్ మాట్లాడుతూ... విజయశాంతి కాంగ్రెస్‌లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఆమె చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి గారి దివ్యసముఖమునకు

ఐ.ఎ.నెం.687/2023 ఇన్ ఓ.ఎస్.నెం.30/2021

బిట్వీన్:
రెండుచింతల సూర్యకిరణ్ .... పిటిషనర్

మరియు

కామినేని సాంబశివరావు మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్

4వ రెస్పాండెంట్: మద్దుకూరి జ్యోతి రాణి, భర్త. లక్ష్మీనారాయణ, డోర్ నెం.10-5-3/2/3/జి, రోజ్ ఎన్‌క్లేవ్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ.
22వ రెస్పాండెంట్: బెల్లం శివప్రసాద్, తండ్రి. రాధాకృష్ణమూర్తి, డోర్ నెం.8-2-684/1/8, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ.

పై నెంబరు పిటిషన్ నందు పైన తెలిపిన 4, 22 రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తము ది.01-12-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన 4, 22 రెస్పాండెంట్స్ వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల వారికి పరోక్షముగా పై పిటిషన్‌ను తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ///

వాయిదా తేది: 01-12-2023

ఎ.నిర్మల్‌బాబు, అడ్వకేట్
విజయవాడ. సెల్: 8099575045

వేతనాల పెంపు కోసం సిఐటియు 'భగీరథ' ఉద్యమం

- భారీగా కదిలిన కార్మికులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మిషన్ భగీరథ..బీఆర్‌ఎస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తాగునీటి ప్రాజెక్టు. రూ.45 వేల కోట్లతో చేపట్టింది. ఊరూరా పైపులైన్, ఇంటింటికి నల్లా దీని విధానం. ఇదంతా ఒక పార్శ్వం. మరోపార్శ్వం అందులో పనిచేస్తున్న కార్మికుల బతుకులు దుర్భరం. జిల్లాకో విధానం, కంపెనీకో రూల్ అంటూ ఇష్టారాజ్యంగా సాగింది. కనీస వేతనాలు కరువయ్యాయి. వేతనాల పెంపు కోసం నెలలతరబడి ఆందోళన చేయాల్సి వచ్చింది. ఇందుకు సిఐటియు ఆధ్వర్యంలోని 'తెలంగాణ మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్' భగీరథ ఉద్యమమే చేసింది. ఇద్దరు కార్మికుల బలిదానాల ద్వారా 17 వేల మందికి ప్రయోజనం కలిగింది. పెరిగిన వేతనం కొంచమే అయినా, వీటిని సాధించడానికి సంఘం వేలాది మంది కార్మికులను కదిలించింది. ఐక్య పోరాటంతోనే వేతనాల పెంపు సాధ్యమైంది.

2016 ఆగస్టులో మిషన్ భగీరథ ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తం 26 సెగ్మెంట్లల్లో ప్రధాన పనులు, ఇంట్రా నెట్‌వర్క్ పనులు చేపట్టింది. ఇన్‌టేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు (డబ్ల్యూటీపీ) ఓహెచ్‌బీఆర్‌లు, జీఎల్‌బీఆర్‌లు మెయిన్ పైపులైనింగ్ తదితర నిర్మాణాలు చేసింది. ప్రధాన పనులన్నీ పెద్దపెద్ద కంపెనీలకు గ్లోబల్ టెండర్ల ద్వారా ఇచ్చింది. ఇంట్రా నెట్‌వర్క్ పనులను బిఆర్‌ఎస్ కార్యకర్తలు, ఆర్థికంగా పెట్టుబడి పెట్టగలిగిన వారికి కట్టబెట్టింది. దీంతో ఒక్కో జిల్లాలో ఒక్కో కంపెనీ పనులు చేపట్టింది.

రిక్రూట్‌మెంట్

ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే ఆయా పనుల కోసం అవసరమైన సాంకేతిక నిపుణులు, సాధారణ కార్మికులను నేరుగా ప్రభుత్వం ద్వారా కాకుండా కంపెనీల ద్వారా నియమించారు. సాధారణంగా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులతో పనులు చేయిస్తుంది. ఈ సారీ అలా కాకుండా పనులు దక్కించుకున్న కంపెనీలకే ఆ బాధ్యతను అప్పగించింది. తద్వారా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న పంపు అపరేటర్లు, లైన్‌మెన్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ తదితర కార్మికులకు అన్యాయం జరిగింది. సంవత్సరాల తరబడి వేతనాలు పెంపు జరగలేదు.

అందుకే సంఘం

భగీరథ ప్రాజెక్టులో చేసే ఆయా పనులకు వేలాది మంది అవసరమయ్యారు. ఆ మేరకు ఆయా కంపెనీలు వీరిని సమకూర్చుకుని పనులు చేయించుకున్నారు. నేరుగా కార్మికులకే వేతనాలు ఇవ్వాల్సి ఉండగా, అలా కాకుండా కంపెనీలకే చెల్లించింది. ప్రభుత్వం ఒక్కో కార్మికునికి ఆయా కంపెనీలకు రూ.18,400 చెల్లిస్తే, సదరు కంపెనీ ఆయా కార్మికులకు రూ. 9 నుంచి 10 వేలు మాత్రమే ఇచ్చింది.. దాదాపు 50 శాతం వేతనం కంపెనీల చేతుల్లోనే ఉండిపోయింది. 2022లో జారీ చేసిన జిఒ 11 ప్రకారం వేతనాల చెల్లింపులు చేయలేదు. సర్కారు కనీసవేతనాల అమలును నిర్లక్ష్యం చేసింది. తెలంగాణ భగీరథ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో కార్మికులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

ఉద్యమం..ఇద్దరి బలిదానం

సర్కారు, కంపెనీ విధానం మూలంగా నష్టపోయిన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలోని మిషన్ భగీరథ ఎంప్లాయిఎస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు రోడ్డెక్కారు. ఒకే రకమైన వేతన పద్ధతిని నిరసించారు. ఒక్కో కంపెనీ ఒక్కో రకంగా ఇవ్వడాన్ని తప్పుబట్టారు. కనీసం వేతనం రూ.26 వేలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఇఎస్‌ఐ, బోనస్, సెలవులను చట్టప్రకారం ఇవ్వాలని పోరాటం ద్వారా పట్టుబట్టారు. జిల్లాల వారీగా ధర్నాలకు దిగారు. రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. పలు ఆందోళన కార్యక్రమాలు నెలల తరబడి చేశారు. నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లో భారీ పోరాటాలే జరిగాయి. నెలల తరబడి ఆందోళనలు కొనసాగాయి. ఇందులో నల్లగొండ, వనపర్తి జిల్లాల్లో ఇద్దరు కార్మికులు బలయ్యారు. ఇందులో ఒక మహిళ కూడా ఉండటం గమనార్హం. ఈనేపథ్యంలో ప్రభుత్వంతోపాటు ప్రయివేటు కంపెనీల్లో కదలిక వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులందరికీ రూ 500 నుంచి రూ. 1500 వేతనాలు పెంచింది. దీంతో సిఐటియు నేతృత్వంలో మిషన్ భగీరథ ఎంప్లాయిస్, వర్కర్లు సాధించిన గొప్ప విజయమే ఇది.

పోరాటాల ఫలితమే వేతనాల పెంపు

- వంగూరి రాములు, ప్రధాన కార్యదర్శి

తెలంగాణ మిషన్ భగీరథ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్

మిషన్ భగీరథ ఉద్యోగులు, కార్మికులు ఐక్యంగా చేసిన పోరాటాల ఫలితమే ప్రభుత్వం రూ. 500 నుంచి రూ. 1500 వేతనాలు పెంచింది. నల్లగొండలో నెల రోజులు, సంగారెడ్డిలో రెండు వారాలు, మహబూబ్‌నగర్‌లో 12 రోజులు ఆందోళన నడిచింది. దీంతో సర్కారు, కంపెనీలు దిగొచ్చాయి. కనీస వేతనాలు ఇవ్వాలి. చట్టం ప్రకారం చెల్లించాలి. విధుల నిర్వహణలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారికి రక్షణ చర్యలు ఉండాలి.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE COURT, MEDCHAL MALKHAJGIRI DISTRICT AT :: L.B.NAGAR

OS.NO. 711 OF 2023

BETWEEN -
1.) JAJANAM SWATHI WIFE OF LATE K,ASHWIN KUMAR AGE-32, OCC:HOME MAKER ,RESIDENT OF FLAT-NO-520, B BLOCK, ENVIRON TOWERS, MAMAGTHANAGAR COLONY NAGOLE MEDCHAL MALKHAGGIRI DIST.
2.) KAIRAMKONDA AIRAA D/O LATE K. ASHWIN KUMAR AGE - 11 MONTHS BABY AND BEING MINOR REPRESENTING BY HER NATURAL MOTHER JAINANAM SWATHI W/O LATE ASHWIN KUMAR,R/O-, RESIDENT OF FLAT-NO-520, B BLOCK, ENVIRON TOWERS, MAMAGTHANAGAR COLONY NAGOLE MEDCHAL MALKHAGGIRI DIST.
...PLAINTIFFS

AND

1.) THE OFFICE OF THE THAHASILDAR,, UPPAL,UPPAL MALKAJIGIRI MEDCHAL DIST.,T.S.
2) ALL CONCERNED
...DEFENDANTS

NOTICE

That the above named plaintiff have filed the above suit for Declaration of legal heirs of deceased Sri, K,Ashwin kumar and his properties against the defendants and the above Honble III Addl junior civil judge court , Medchal Malkaji giri District at L.B.Nagar was pleased to posted the case on 29-11-2023 for defendants appearance before the said court by 10-30 AM on the said date without fail , if not the Honble court will be decided the matter against the defendants on merits of the case .
Hence the notic

SUIT SCHEDULE PROPERTY ALL THAT PIECE AND PARCEL OF RESIDENTIAL FLAT-NO- B 103 IN FIRST FLOOR,BLOCK-B BRG-muNCiPAL-NO- 2-1-349/E/8/103,(PTIN-1030210268) AN EXTENT OF 1240 SFT OF SUPER BUILT AREA TOGETHER WITH UN DEVIDED SHARE OF LASND ADMESURING 50 SQ YARDS OUT OF 2-18-34 GIS ALLOTTED ONE CAR PARKING AREA 100 SFT IN STILT FLOOFR IN RESIDENTIAL APARTMENT NAMED AS ENVIRON TOWERS CONSTRUCTED ON SCHEDULE LAND IN SY-NO- 30/UU, WARD-NO-2,BLOCK-NO-1, VENKATRA, MANA COLONY, MAMATHA NAGAR, COLONY, NAGOLE, UNDER GHMC, HAYATH NAGAR CIRCLE, UPPAL MANDAL , MEDCHAL DIST UNDER UPPAL SRO

BOUNDED BY **NORT :** OPEN SPACE/ PARK., **SOUTH:** " 40 FEET WIDE ROAD .. **EAST:** " LASND OBG KRISHNAREDDY AND **WEST:** LAND OF ENVIRON ESTATES.

BY THE ORDER OF THE COURT
COUNSEL FOR THE PLAINTIFF
L.B.nagar
N.RAVEENDER , V.LAXMI, SUERESHBABU , P.SWAPNA
ADVOCATES,
PLOT-NO-59 RD-N0-5,
CHRISTIAN COLONY,
HASTHINAPUR,,HYDERABAD

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆగమైపోతాం

- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి : హరీశ్‌రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్యారంటీ పథకాలతో ముందుకు వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వస్తే ప్రజలందరూ ఆగమైపోతారని మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాటాపూర్, మాక్లూర్ మండలం మానిక్‌బండార్, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. షకీల్ అమీర్ ప్రజల పక్షపాతి అని, సాగునీటి కాలువల ఆధునీకీకరణ కోసం సెంట్రల్ లైనింగ్ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారన్నారు. బోధన్, నిజామాబాద్ ఫోర్‌లైన్స్ రోడ్డు మరమ్మతులను రూ.30 కోట్ల వ్యయంతో పూర్తి చేశారని తెలిపారు. జానకంపేట్ నుంచి బాసర వరకు రూ.55 కోట్లతో ఫోర్ లైన్స్ రోడ్డు వేయించారన్నారు. కాంగ్రెస్ నూతన మేనిఫెస్టో తీసుకొచ్చి తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల నిర్మాణం చేపడతామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అరిగోస పడుతున్నారన్నారు. కరోనా వచ్చినప్పుడు జీవన్‌రెడ్డి ఇంట్లో లేడని, నా దగ్గరకు వచ్చి వసతులు కల్పించాలని కోరారన్నారు. మంచిగా పనిచేసే జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

ప్రలోభాలకు లోబడి ఓటు వేయకూడదని, అభ్యర్థి, పార్టీ చరిత్ర, వారు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సూచించారు. నిజామాబాద్ దవాఖానకు సిటీ స్కాన్, క్యాథ్ ల్యాబ్ మందులు, వసతులు అన్ని తెచ్చామని, ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రిలో మోకాలు ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తున్నామని వివరించారు.

అఫిడవిట్లపై ఫిర్యాదుల వెల్లువ

- నిన్న శ్రీనివాస్ గౌడ్, నేడు మల్లారెడ్డి
- ఎన్నికల అధికారుల తీరుపై విమర్శలు
- పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు
- కోర్టు మెట్లెక్కుతున్న ఫిర్యాదుదారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నామినేషన్ల దాఖలు సందర్భంగా అఫిడవిట్ల పరిశీలనలో రిటర్నింగ్ అధికారులు పక్షపాతంగా వ్యవహరించారని పలువురు ఆరోపిస్తున్నారు. అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇస్తున్నారని పరిశీలన సమయంలోనే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితులు అంటున్నారు. అధికారం, డబ్బు ఉన్నవారి పట్ల నిబంధనలకు వ్యతిరేకంగా సానుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శల నేపథ్యంలో పలువురు కోర్టు మెట్లెక్కుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులపై కూడా గతంలో అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కోర్టు మెట్లెక్కలేక చాలా మంది ఫిర్యాదుతోనే వదిలిపెట్టిన సందర్భాలు ఉన్నాయి. కొంత మంది మాత్రం ఏండ్లుగా సుదీర్ఘ పోరాటం సాగిస్తున్నారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు జర్మన్ పౌరసత్వం వివాదం పదేళ్లుగా ఓ కొలిక్కి రాలేదు. కింది కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అయనకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినా ఇంకా అమలు కాలేదు. 2018 ఎన్నికల్లో పోటీ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక చెల్లదంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల అఫిడవిట్‌ను ఒకసారి రిటర్నింగ్ అధికారికి సమర్పించి, మళ్లీ వెనక్కి తీసుకుని సవరించి అందజేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఎన్నికను రద్దు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే తాజాగా ఆ కేసును కోర్టు కొట్టి వేసింది.

పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ ఎన్నికల అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇచ్చారని అతని ఎన్నికను రద్దు చేయాలని బిజెపికి చెందిన బండి సంజయ్ 2019లో కోర్టులో కేసు దాఖలు చేశారు. అయితే ఆ కేసు ఇంకా పెండింగ్‌లోనే ఉంది. తాజాగా మంత్రి మల్లారెడ్డి ఎన్నికల అఫిడవిట్లో తప్పుడు సమాచారం ఇచ్చారని అంజిరెడ్డి అనే వ్యక్తి కోర్టు మెట్లెక్కారు. అభ్యర్థుల నామినేషన్ పరిశీలన సమయంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపణ. అయితే ఈ పిటిషన్ ప్రాథమిక దశలోనే కోర్టు కొట్టేసింది.ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్ సమర్పించారని మరో మంత్రి పువ్వాడ అజయ్‌పై ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు. తుమ్మల ఫిర్యాదుపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో ఆయన న్యాయ పోరాటానికి సిద్దమయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీలకు చెందిన అనేక మంది అభ్యర్థుల అపిడవిట్లపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల అఫిడవిట్ల పరిశీలన సందర్భంగా రిటర్నింగ్ అధికారుల వ్యవహార శైలే వివాదాలకు కారణమని తెలుస్తోంది.

'రెరా ' ప్రాజెక్టులే కొనండి'

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్‌రెరా) అనుమతి ఉన్న ప్రాజెక్టుల్లోనే వినియోగదారులు పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ సభ్యులు కే శ్రీనివాసరావు చెప్పారు. కొనుగోలు దారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య పారదర్శకత, జవాబుదారీతనం నెలకొల్పేందుకు 'రెరా' కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ కొండాపుర్ హైటెక్స్ మైదాన్ ఎక్సో సెంటర్‌లో 'ది హిందూ' లివింగ్ స్పేసెస్ ఆధ్వర్యంలో ౦౦డ్రోజులు జరిగే ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. రెరా అనుమతి లేకుండా ఎవరూ మార్కెటింగ్, ప్రచారం చేయరాదని తెలిపారు. ప్రాపర్టీ షోల వల్ల ప్రజలకు మెరుగైన ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టే అవకాశం లభిస్తుందన్నారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఏజెంట్లు విధిగా 'రెరా'లో రిజిష్టర్ కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రాపర్టీ షోలోని స్టాల్స్‌ను ఆయన సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. కొనుగోలుదారుల అవగాహన కోసం ఇక్కడ 'రెరా' స్టాల్‌ను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పీ శ్రీకాంత్, రమణారెడ్డి, వినాయక్‌శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హరితహారం అద్భుతం

- మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం కితాబు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణకు హరితహారం అద్భుత ఫలితాలు రాబట్టిందని మహారాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ అండ్ అటవీశాఖ) బీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ ఫలితాలను అధ్యయనం చేసేందుకు వచ్చిన మహారాష్ట్ర ఉన్నతాధికారుల బృందం హైదరాబాద్ అరణ్య భవన్‌లో రాష్ట్ర అటవీశాఖ అధికారులతో భేటీ అయ్యింది. అటవీ సంరక్షణ ప్రధానాధికారి (పిసిసిఎఫ్, హెచ్‌ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్ మహారాష్ట్ర అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హరితహారం ఫలితాలను వివరించారు. రాజకీయ సంకల్పానికి అధికారుల కృషి తోడై ఈ ఫలితాలు సాధించారని మహారాష్ట్ర అధికారులు ప్రశంసించారు. సమావేశంలో మహారాష్ట్ర అదనపు పీసీసీఎఫ్ (ప్లానింగ్, డెవలప్ మెంట్) పి కల్యాణ్‌కుమార్, అదనపు పిసిసిఎఫ్ (సోషల్ ఫారెస్ట్రీ) వివేక్ కందేఖర్, తెలంగాణ పిసిసిఎఫ్‌లు ఏలూసింగ్ మేరు, సువర్ణ, ఎం.సీ.పర్గెయిన్, అదనపు పిసిసిఎఫ్ సునీతా భగవత్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రదీప్ కుమార్ శెట్టి, హరితనిధి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య కుంపటి.. ఊపిరాడని దుస్థితి

- పేరుకే మినీ ఇండియా.. అభివృద్ధి శూన్యం
- పటాన్‌చెరులో 900 భారీ, మధ్య తరహా పరిశ్రమలు
- పర్మినెంట్‌కు నోచని 60 శాతం కాంట్రాక్టు కార్మికులు
- పట్టించుకోని పాలకులు
- సిపిఎం పోటీతో తెరపైకి జనం డిమాండ్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పటాన్‌చెరు.. ఇదొక మినీ ఇండియా. పారిశ్రామిక ప్రాంతం. కానీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. 'కంపెనీలు వెదజల్లే కాలుష్యపు కుంపటి. అధ్వానమైన గుంతల రోడ్లు. సరైన రవాణా సదుపాయాల్లేక ట్రాఫిక్ తిప్పలు. అందని ద్రాక్షలా విద్య, వైద్య సదుపాయాలు. పచ్చదనం లేక.. పార్కుల్లేక దుమ్ముధూళీ. వైద్యమందక గాల్లో కలుస్తున్న ప్రాణాలు. పారిశ్రామిక వాడ ప్రాంతమైనా కనిపించని సాంకేతిక విద్యా సంస్థలు. శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులు. అమలుకు నోచని 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల సవరణ జిఒలు, కార్మిక చట్టాలు.. బోనస్, పిఎఫ్, ఇఎస్ఐ. పర్మినెంట్‌కు నోచని 60 శాతం పైగా కాంట్రాక్టు కార్మికులు. దుర్భరంగా వలస కార్మికుల బతుకులు. ఇండ్లు, స్థలాల్లేక అద్దె ఇండ్లల్లో మగ్గుతున్న పేదలు. రోడ్డు, అగ్ని ప్రమాదాల్లో బుగ్గవుతున్న కార్మికుల బతుకులు'. ఈ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొంత భాగం ఉన్నా సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచలేదు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని సమస్యలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇక్కడ నుంచి గెలిచిన గత పాలకులు ప్రజలెదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. సిపిఎం పోటీ చేయడంతో మరోసారి ఎన్నికల తెరపైకి వచ్చాయి.

నియోజకవర్గ ముఖచిత్రం

పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల, జిన్నారం, అమీన్‌పూర్, రామచంద్రాపురం, పటాన్‌చెరు మండలాలతో పాటు జిహెచ్‌ఎంసి పరిధిలో మూడు కార్పొరేషన్ డివిజన్లయిన తెల్లాపూర్, అమీన్‌పూర్, ఐడిఎ బొల్లారం మున్సిపాలిటీలతో విస్తరించింది. నియోజకవర్గంలో 3,80,948 మంది ఓటర్లున్నారు. వీరిలో 1,96,357 మంది పురుషులు, 1,84,514 మంది మహిళా ఓటర్లున్నారు. మొత్తం ఓటర్లలో కార్మికుల కుటుంబాల ఓట్లు 1.50 లక్షల వరకు ఉన్నాయి. హైదరాబాద్ శివారు ప్రాంతమైన పటాన్‌చెరు మీదుగా హైదరాబాద్-ముంబయి, హైదరాబాద్-నాందేడ్ రెండు ప్రధాన జాతీయ రహదారులు వెళ్తాయి. భారీ, మధ్య తరహా, చిన్న పరిశ్రమలకు నిలయంగా ఉంది. ప్రభుత్వ రంగ సంస్థలైన బిహెచ్‌ఈఎల్, బిడిఎల్‌తో పాటు సుమారు 900 పరిశ్రమలున్నాయి.

పరిశ్రమలకు కేరాఫ్

పటాన్‌చెరు నియోజకవర్గంలో బొల్లారం, బొంతపల్లి, ఖాజిపల్లి ఏరియాల్లో 400, పటాన్‌చెరు, పాశమైలారంలో 400 వరకు పరిశ్రమలున్నాయి. పెన్నార్, కిర్బీ, తోషిబా, శాండ్విక్, రెడ్డిల్యాబ్, అరవింద ఫార్మా, ఎంఎస్ఎన్, మైలాన్, హేటిరా డ్రగ్స్ వంటి అనేక పరిశ్రమలున్నాయి. నియోజకవర్గంలో రెండు లక్షల వరకు కార్మికులుండగా అందులో లక్ష వరకు కాంట్రాక్టు కార్మికులే ఉన్నారు. కార్మికుల హక్కులు, వేతనాలు, సామాజిక భద్రతకు తూట్లు పొడిచేలా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రభావం పటాన్‌చెరు ప్రాంతంపై తీవ్రంగా ఉంది. పదేండ్లుగా 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల సవరణ జిఒలు అమలు కావడం లేదు. దాంతో లక్షలాది మంది కాంట్రాక్టు కార్మికులు పది, పన్నెండు వేల జీతాలకే పనిచేయాల్సి వస్తుంది. పెరుగుతున్న ధరల భారాలకు వస్తున్న జీతాలు చాలక పస్తులుండాల్సి వస్తుందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సిఐటియు లాంటి ట్రేడ్ యూనియన్లు ఉన్న చోట్ల మినహా 90 శాతం పరిశ్రమల్లో కార్మికుల కనీస హక్కులు వర్తించడంలేదు.

వలస కార్మికుల నివాసాలు, స్లమ్స్ దుర్భరం

పటాన్‌చెరు అంటేనే వలస కార్మికులకు అడ్డా. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, యుపి, బీహార్, బెంగాల్, ఎపి, కర్నాటక వంటి రాష్ట్రాల నుంచి వలసొచ్చి పనిచేస్తున్నారు. నిర్మాణ రంగంలోనూ వలస కార్మికులు పెరిగారు. కంపెనీల ప్రాంతాల్లోనే నివాస గుడారాలేసి ఉంచుతున్నారు. కరెంట్, మంచినీళ్లు, డ్రైయినేజీ, వైద్యం, విద్య ఇవేవీ ఉండవు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి బతుకుతున్న కార్మికుల పిల్లలకు మాతృభాషలో చదువుకునేందుకు స్కూల్స్‌లేవు. పదేండ్లకు పైబడి ఉంటున్నా రేషన్‌కార్డులివ్వట్లేదు. ఆర్‌సిపురం ముంబయి కాలనీ, పెన్సింగ్ ఏరియా, బొల్లారం, అమీన్‌పూర ఏరియాలో ఉన్న స్లమ్స్‌లో మౌలిక సదుపాయాల్లేవు. కొల్లూరులో కట్టిన 17 వేల ఇండ్లను స్థానికులకివ్వలేదన్న ఆరోపణలున్నాయి.

కాలుష్య కుంపటి.. ఊపిరాడని దుస్థితి

కంపెనీలు వెదజల్లే కాలుష్యంతో పాటు గుంతలమయమైన రోడ్ల మీద వచ్చే దుమ్ము ధూళితో కాలుష్య కుంపటిగా మారింది. గుమ్మడిదల, జిన్నారం ఇతర ప్రాంతాల్లో కార్మికులు, ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కి అనారోగ్యాల పాలవుతున్నారు. పొగ కాలుష్యం, భూగర్భాల్లో వెదజల్లే కెమికల్ వ్యర్థాలతో దుర్గంతపు వాసనతో కార్మికులు సహవాసం చేయాల్సి వస్తోంది. కంపెనీల భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్లు ధ్వంసమవుతున్నాయి. సిపిఎం, సిఐటియు, స్వచ్ఛంద సంస్థలు కాలుష్య వ్యతిరేక ఉద్యమాలు చేశాయి.

అందని ద్రాక్ష విద్య, వైద్యం

ప్రజలకు విద్యా వైద్యం అందని ద్రాక్షలా మారాయి. వందలాది పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలున్నా సాంకేతిక విద్య పొందే అవకాశంలేదు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లేవు. పాత ఐటిఐలు తప్ప ఆధునిక కోర్సులు బోధించే అదనపు ఐటిఐ కళాశాలు లేవు. హర్టిఫిషల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ రంగంలో అవకాశాలున్నా ఆ కోర్సులు చదువుకునేందుకు ప్రభుత్వ విద్యా సంస్థల్లేవు. పీహెచ్‌సీల్లో అరకొర వైద్య సేవలే అందుతున్నాయి. అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లేలోపే ప్రాణాలు పోతున్నాయి. ప్రతి మండల కేంద్రంలో 50 పడకల ఈఎస్ఐ ఆస్పత్రుల్ని నిర్మించాలని సిపిఎం పోరాడుతోంది,

రోడ్డు, అగ్ని ప్రమాదాలు

రోడ్డు, అగ్ని ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. కెమికల్, ఫార్మా కంపెనీల్లో బాయిలర్లు పేలి మంటలు చెలరేగుతున్నాయి. పాశమైలారం, బొంతపల్లి, ఖాజీపల్లి, బొల్లారం, గుమ్మడిదల, పటాన్‌చెరు ప్రాంతాల్లో వందల సంఖ్యలో అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఈ ఏడాది కాలంలోనే 10 మంది వరకు ప్రాణాలు కోల్పోగా అనేకమంది గాయాలపాలయ్యారు. అనుమతులు ఇచ్చే సమయంలో ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం, యాజమాన్యాల తప్పిదాలకు కార్మికులు బలవుతున్నారు. సిఐటియు జోక్యం చేసుకున్న చోట పరిహారం ఇప్పిస్తున్నారు. నిర్మాణ రంగంలో ఎత్తైన క్రేన్లపై పనిచేస్తూ జారీ పడి ప్రమాదాలకు గురవుతున్నారు.

ట్రాఫిక్ చిక్కులు

బిహెచ్ఇఎల్ నుంచి ఇస్నాపూర్ వరకు నిత్యం ట్రాఫిక్ రద్దీ తప్పట్లేదు. స్కూల్స్, డ్యూటీలకు వెళ్లేందుకు రోడ్డెక్కితే చాలు ట్రాఫిక్‌లో చిక్కి.. గంటల తరబడి దుమ్ముధూళిలో ఇబ్బందులు పడుతున్నారు. రెండు జాతీయ రహదారులపై వెళ్లే వాహనాలన్నీ పటాన్‌చెరు పట్టణం మీదుగానే వెళ్లాలి. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రోలైన్ విస్తరించాలని సిపిఎం, ఇతర పార్టీలు ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. రైల్వే లైన్ ఉన్నా పటాన్‌చెరు వరకు రైలు నడుస్తలేదు.

నేడు బీరంగూడ బహిరంగ సభకు బివి రాఘువులు రాక

సిపిఎం అభ్యర్థి జె.మల్లిఖార్జున్ గెలుపు కోసం ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మండి మార్కెట్‌లో నిర్వహించే బహిరంగ సభకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధిపై మ్యానిఫెస్టో విడుదల చేసి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాల అమలుకు కృషి చేస్తానన్నారు. పారిశ్రామిక వాడల్లో సంక్షేమ భవనం నిర్మాణం, అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాడుతానని తెలిపారు. పాశమైలారం, జిన్నారం, బొంతపల్లి, ఖాజీపల్లి, ఆర్సీపురం, పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేక గృహ సముదాయం ఏర్పాటుకు కృషి చేస్తామని, కార్మిక వాడల్లో బస్తీల్లో పిహెచ్‌సిలు, ఆర్సీపుర్ ఈఎస్ఐ ఆస్పత్రిని వెయ్యి పడకలకు పెంచి అభివృద్ధి చేస్తానన్నారు. సంగారెడ్డి వరకు మెట్రోలైన్ విస్తరణ, ఎంఎంటీఎస్ పటాన్‌చెరు వరకు పొడిగింపుకు కృషి చేస్తానన్నారు.

జెర్సీని ఆవిష్కరిస్తున్న వెంకటేష్, తదితరులు

'అర్బన్ రైజర్స్ హైదరాబాద్' ప్రారంభం

- జెర్సీ ఆవిష్కరించిన హీరో వెంకటేష్
- ఈనెల 21న తొలి మ్యాచ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

లెజెండ్స్ లీగ్ క్రికెట్ (ఎల్ఎల్‌సి) టోర్నమెంట్-2023 కోసం 'అర్బన్ రైజర్స్ హైదరాబాద్'ను హైదరాబాదులో ప్రారంభించాయి. ఈ సందర్భంగా లెజెండ్స్ లీగ్ క్రికెట్ జెర్సీని సినీ నటుడు విక్టరీ వెంకటేష్ ఆవిష్కరించారు. మొదటి మ్యాచ్ వచ్చే నవంబర్ 21 ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుందన్నారు. స్టేడియంలో మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చున్నారు. లెజెండ్స్ లీగ్ క్రికెట్ ఐపిఎల్ కాకుండా దేశంలో ఉన్న ఏకైక జాతీయ టీ20 ఫార్మాట్ టోర్నమెంట్. అర్బన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో భారతీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు కలరు. వీరిలో మార్టిన్ గప్టిల్, డ్వేన్ స్మిత్, పీటర్ ట్రెగో, చమర కపుగెదెరా, స్టువర్ట్ బిన్నీలతో సహా ప్రజ్ఞాన్ ఓజా, తిరుమలశెట్టి సుమన్, సుదీప్ త్యాగితో పాటు నగరానికి చెందిన వారు కూడా లైనప్‌లో ఉన్నారని తెలిపారు.

ఎంప్లాయీస్ యూనియన్ నుంచి రాజిరెడ్డి తొలగింపు

ప్రజాశక్తి -హైదరాబాద్‌బ్యూరో

టిఎస్‌ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) ప్రధాన కార్యదర్శి కే రాజిరెడ్డిని ఆ పదవి నుంచి తొలగించారు. ఆయన స్థానంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్న ఈదురు వెంకన్నను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు యూనియన్ అత్యవసర రాష్ట్ర కార్యావర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు అధ్యక్షులు ఎస్ బాబు తెలిపారు. శనివారం యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలరాజు, యూసుఫ్, వీఎస్ బోస్, నర్సింహం తదితరులు మాట్లాడారు. జనరల్ సెక్రటరీగా ఉన్న కే. రాజిరెడ్డి యూనియన్ నియమ నిబంధనలు పాటించ కుండా, ఏ ఫోరంలోనూ చర్చించకుండా ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నామినేషన్ వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఏఐటియుసి ప్రాథమిక సభ్యత్వానికి రాజిరెడ్డి స్వచ్ఛందంగా రాజీనామా చేశారనీ, దాన్ని ఆమోదించామని తెలిపారు. యూనియన్ నూతన జనరల్ సెక్రటరీగా ప్రస్తుత డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఈదురు వెంకన్నను ఏ కగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. రాజిరెడ్డి కాంగ్రెస్‌పార్టీలో చేరినందున యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించినట్టు చెప్పారు.

చెల్లదు - రాజిరెడ్డి

తనను ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించడం చెల్లదని రాజిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం జరిగిన ఎలాంటి చట్ట బద్ధత లేదన్నారు. 90 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉంటే కేవలం 12 మంది మాత్రమే హాజరయ్యారని అభ్యంతరం వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షులు ఎస్ బాబు, ఉపాధ్యక్షులు వెంకన్న గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఈదురు వెంకన్నను తానే యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నానని చెప్పుకొచ్చారు.

ఉత్తర, దక్షిణ తెలంగాణ 'బస్సు యాత్ర'

- ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన ఛార్జిషీట్
- విద్యకు నిధులు తగ్గించడంపై ఆగ్రహం
- ఉద్యోగాలు కల్పించే వరకు ఉద్యమాలు ఆపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విద్యా, ఉద్యోగాల కోసం తమ ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్నారు విద్యార్థులు, యువకులు. తెలంగాణ సాధించుకున్న తరువాత వారికి ఒరిగింది శూన్యం. మెరుగైన విద్య కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం నిధులను ఏటా తగ్గిస్తూ వస్తోంది. నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో ఉద్యోగికి రూ.1,74,928 బాకీ పడ్డారు. ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వంపై ఛార్జిషీట్ వేసేందుకే బస్సు యాత్ర చేస్తున్నామని విద్యార్థులు, యువజనులు చెబుతున్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యతు కోసం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం.. నిధులు పెంచకపోగా ఏటా బడ్జెట్ తగ్గిస్తూ వస్తోంది. 2014-15 రాష్ట్ర బడ్జెట్‌లో 10.89 శాతం విద్యకు కేటాయించగా 2015-16లో 9.68 శాతం, 2016-17లో 8.23 శాతం, 2023-24లో 7.6 శాతానికి తగ్గించారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పిన పాలకులు ఒక తరగతి గదిని కూడా నిర్మించలేదు. ప్రతి ఇంటికి ఉద్యోగం అని చెప్పి ఆ దిశగా అడుగులు వేయడం లేదు. తెలంగాణలో బిస్వాల్ కమిటీ 40 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నివేదిక ఇచ్చింది. కేవలం 60 శాతం సిబ్బందితో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. వరుస వైఫల్యాల ద్వారా టిఎస్‌పిఎస్‌సి బోర్డు నిర్వాకం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు విశ్వాసం కోల్పోయారు. ఇప్పటి వరకు 3600 మందికిపైగా యువత, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జాబ్ కేలండర్ లేకపోవడం వల్ల ఒకేసారి రెండు, మూడుకుపైగా నోటిఫికేషన్లు వస్తున్నాయి. గ్రూపు-2 కోసం ప్రకటించిన పరీక్షలను వాయిదా వేయాలని నిరసన తెలిపిన నిరుద్యోగులపై లాఠీచార్జి చేశారు. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పవచ్చు.

మా ఉద్యోగాలేవి

- ఇంద్రనాయక్, బస్సుయాత్ర కో ఆర్డినేటర్

రాష్ట్రాన్ని సాదించుకున్నది కేవలం నిధులు, నియామకాల కోసం. కానీ నియామకాల జాడే లేదు. విద్యకు ప్రతి ఏటా నిధులు తగ్గిస్తున్నారు. ఇలాగైతే మెరుగైన విద్య ఎలా లభిస్తోంది. అందుకే తెలంగాణ ప్రభుత్వంపై నిరుద్యోగులమైన మేము చార్జిషీట్ వేస్తున్నాం.

బిఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోయాం

- నరేష్, పిహెచ్‌డి, ఉస్మానియా

నేను పిజితోపాటు పిహెచ్‌డి చేసి ఐదేండ్లయింది. నోటిఫికేషన్ల జాడలేదు.. తప్పుల తడకలతో నోటిఫికేషన్లు వేస్తున్నారు. రాష్ట్రం కోసం వేలాది మంది యువత చనిపోయారు. వారి త్యాగఫలమే నేడు తెలంగాణ వచ్చింది. అందుకే ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పటికైనా నోటిఫికేషన్లు పారదర్శకంగా వేసి ఆదుకోవాలి. లేకపోతే యువత ఆగ్రహానికి గురికాక తప్పదు

వ్యక్తిస్వేచ్ఛకు భంగం

- కక్షిదారుల హక్కులకు ప్రమాదం
- క్రిమినల్ 'లా' చట్టసవరణపై ఐలు రౌండ్ టేబుల్‌లో వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన 'కిమినల్ లా ' చట్టసవరణను అఖిల భారత లాయర్స్ యూనియన్ (ఐలు) రౌండు టేబుల్ సమావేశం వ్యతిరేకించింది. ఈ చట్టాల సవరణ మూలంగా రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తిస్వేచ్ఛకు భంగం కలుగుతుందని అభిప్రాయపడింది. సామాన్యులను ఇబ్బందుల పాల్జేస్తుందని వ్యాఖ్యానించింది. కక్షిదారుల హక్కులకు ప్రమాదమేర్పడుందని గుర్తుచేసింది. సిఆర్‌పిసి, సిపిసి, ఎవిడెన్స్ చట్టాలను సవరించరాదని డిమాండ్ చేసింది. వర్చువల్ పద్ధతిలో సాక్షుల విచారణ మూలంగా కక్షిదారులకు అన్యాయం జరుగుతుందని పేర్కొంది. ఐలు తెలంగాణ గౌరవాధ్యక్షులు జి విద్యాసాగర్ అధ్యక్షతన హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ జరిగింది. దీనికి ప్రముఖ న్యాయవాదులు హాజరై మాట్లాడారు. సీనియర్ న్యాయవాది, బార్‌కౌన్సిల్ సభ్యులు జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన క్రిమనల్ లా చట్ట సవరణలో అర్థరహితంగా ఉందని విమర్శించారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా చట్టసవరణ చేపట్టడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా కొన్ని నిబంధనలు చట్టాలపై అవగాహన లేని వ్యక్తులు, అర్థరహితంగా నిర్వహించారని తప్పుబట్టారు. సీనియర్ న్యాయవాది రఘునాద్ మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతులను నిలువరించేందుకే కరోనా కాలంలో కొత్త చట్టాలను తెచ్చే ప్రయత్నాలు కేంద్రం చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుట్టుచప్పుడు కాకుండా ఆమోదం పొందేందుకు కుట్రచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త చట్టాలను పూర్తిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని వివరించారు. రాజ్యాంగం ప్రసాధించిన ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రశ్నార్థకమవుతుందన్నారు.

బిజెపి వస్తేనే బిసి ముఖ్యమంత్రి

- స్మార్ట్ సిటీ కింద రూ.400 కోట్లు ఇస్తే దోచేశారు
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కెసిఆర్ కారును, కమీషన్ల ప్రభుత్వాన్ని మోడీ గ్యారేజ్‌కు పంపించాల్సిన సమయం ఆసన్నమైందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం డబుల్ ఇంజన్ సర్కారు రావాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే బిసి నాయకుని ముఖ్యమంత్రి చేస్తామని స్పష్టం చేశారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో శివన్నగుడం, బ్రాహ్మణ వెళ్లంల ప్రాజెక్టులు పూర్తి కాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు. నల్లగొండ పట్టణాభివృద్ధి కోసం రూ.400 కోట్లు ఇస్తే దాన్ని కూడా దోచుకున్నారన్నారు. జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించామన్నారు. వారి హక్కులు కాపాడేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జనవరి 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభిస్తామని తెలిపారు. రామ మందిరాన్ని అడ్డుకున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నల్లగొండ హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి అండర్ గ్రౌండ్ డ్రయినేజీని పూర్తి చేయలేదన్నారు. డబ్బు సంచులతో వచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంతలో పశువుల మాదిరిగా ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.

యువతిపై ప్రేమోన్మాది కత్తితో దాడి

- షాద్‌నగర్‌లో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

యువతిపై ప్రేమోన్మాది కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కేశంపేట రోడ్డులో శనివారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్ పట్టణానికి చెందిన యువతి ఓ దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. చాలాకాలంగా తన స్కూల్ స్నేహితుడు తిరుపతి అనే యువకుడితో చనువుగా ఉండేది. ఇద్దరూ తరచుగా ఫోన్లలో మాట్లాడుకునే అయితే, షాపు యజమానితో యువతి ఎక్కువగా మాట్లాడుతుందని ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. షాపు యజమానితో ఎందుకు మాట్లాడుతున్నావని పలుమార్లు యువతపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంపై షాప్ యజమాని యువకుడిని హెచ్చరించాడు. ఈ క్రమంలో 15 రోజులుగా యువతి పనికి రావడం లేదు. అలాగే తిరుపతితో ఫోన్‌లో మాట్లాడడం మానేసింది. దాంతో ఆగ్రహానికి గురైన తిరు పతి యువతి ఇంటికి వెళ్లి ఆమెపై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పరార య్యాడు. ఈ దాడిలో యువతి ఎడమ చేతిపై నాలుగు చోట్ల కత్తి గాయాల య్యాయి. కుటుంబ సభ్యులు ఆమెను షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించా రు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ విష యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

మేడ్చల్‌లో ఎవరిది పై చెయ్యి!

- వజ్రేష్ వర్సెస్ మల్లారెడ్డి పోటాపోటీ ప్రచారం
- బిఆర్ఎస్ అభ్యర్థి వైఫల్యాలే కాంగ్రెస్‌కు ప్రధానాస్త్రాలు
- తమవైపే జనం పాజిటివ్‌గా ఉన్నారని హస్తం నేత వ్యాఖ్యలు
- నేతలు వీడుతున్నా భయం లేదంటున్న గులాబీ పార్టీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మేడ్చల్‌లో రాజకీయం వేడెక్కుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్, బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి ఒకరిని మించి ఒకరు ఎన్నికల ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరిది "పై" చెయ్యి అనే రీతిలో ఎన్నికల ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ వైఫల్యాలతో పాటుగా అధికార పార్టీ అభ్యర్థిపై ఉన్న అవినీతి ఆరోపణలనే కాంగ్రెస్‌పార్టీ ప్రధానాస్త్రాలుగా చేసుకుంది. తమవైపే జనం పాజిటివ్‌గా ఉన్నారని, ఎంతోమంది తమ పార్టీలో చేరుతున్నారని హస్తం నేతలు ధీమాతో ఉన్నారు. ఎంతమంది నేతలు కారును వీడినా భయం లేదని గులాబీ పార్టీ నేతలు తెలిపారు. అధికార పార్టీ వైఫల్యాలు, బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డిపై ఉన్న అవినీతి ఆరోపణలు, ఆగడాలపైనే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ఎక్కుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే "ఆరు గ్యారంటీ"లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోతున్నారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటి చేసి ఓటమి చెందిన వజ్రేష్ యాదవ్‌కు కొంత సానుభూతి ఉందన్న అభిప్రాయాన్ని విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ ఒక్కరిని కదిలించినా అందరి నోటా కాంగ్రెస్ పార్టీకి పాజిటివ్‌గా ఉందనే మాట వినిపిస్తున్నదని ఆ పార్టీ నేతలు చెబుతున్న మాట. మల్లారెడ్డి ఏ రోజు పాలనపై దృష్టి పెట్టలేదని కేవలం స్వంత ప్రయోజనాల కోసమే పదవిని ఉపయోగించుకున్నాడనే విమర్శలు ఉన్నాయి. మల్లారెడ్డిపై సొంత పార్టీ నేతలే బహిరంగ విమర్శలు చేయడం కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు.

బలహీనపడుతున్న బిఆర్ఎస్.. అదేమీ లేదంటున్న గులాబీ పార్టీ

మల్లారెడ్డి ఏకపక్ష నిర్ణయాలు ఆయన కుటుంబ సభ్యుల పెత్తనంతో విసుపోతున్న బిఆర్ఎస్ క్యాడర్ క్రమ క్రమంగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే బోడుప్పల్ కార్పొరేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారు. ఘటకేసర్ నుంచి ఆరుగురు కౌన్సిలర్లు మారిపోయారు.

కృష్ణా జలాలతో ప్రజల గొంతు తడిపింది కమ్యూనిస్టులే

- సిపిఎం మాజీ ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధితోనే ముందుకు
- సిపిఎం అభ్యర్థి పగడాల యాదయ్యకు విశేష స్పందన



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాపోరాటాలకు కంచుకోట ఇబ్రహీంపట్నం. ఎన్నో పోరాటాలు చేపట్టిన ఉద్యమ నేల. సాయుధ పోరాటంలోనైనా.. స్వాతంత్ర్య భారతంలోనైనా ఈ గడ్డపై కమ్యూనిస్టులు చెరగని ముద్ర వేశారు. పేదలకు భూములు పంపిణీ చేశారు. తాగునీటి గోసను తీర్చారు. బీడు భూములకు సాగునీరూ అందించారు. ఇక్కడ ప్రజలు ఎర్రజెండాను గుండెల్లో దాచుకున్నారు. పలు పర్యాయాలు సిపిఎం అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించారు. ఈ సారి కూడా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పై సిపిఎం ఫోకస్ పెట్టింది. మళ్లీ గత వైభవాన్ని పునరావృతం చేయడానికి ప్రస్తుత ఎన్నికల బరిలో నిలిచింది. ఇక్కడి నుంచి సిపిఎం అభ్యర్థి పగడాల యాదయ్య పోటీ చేస్తున్నారు. నాడు కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు చేసిన పోరాటాలు.. అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్తున్నారు. ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

నిజాం సర్కారు చేతిలో బంధీగా ఉన్న ప్రజలను రక్షించడంలో ఎర్రజెండా అండగా నిలిచింది. 1952లో జరిగి మొదటి ఎన్నికల్లో పీపుల్ డెమొక్రటిక్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కే. పాపిరెడ్డి ఘనవిజయం సాధించారు. అనంతరం 1989, 1994లో సిపిఎం అభ్యర్థి కొండిగారి రాములు విజయం సాధించారు. 1999లో టిడిపి ప్రాతినిధ్యం వహించగా.. 2004లో మరోసారి సిపిఎం అభ్యర్థి మస్కు నర్సింహ గెలుపొందారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు ప్రజలకు చేసిన సేవ మరువలేనిది. రాష్ట్రంలో అత్యధికంగా ప్రభుత్వ భూమి పంపిణీ చేసింది ఈ ప్రాంతంలోనే. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, బిఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, సిపిఎం నుంచి పగడాల యాదయ్య పోటీలో ఉన్నారు.

కమ్యూనిస్టులు ఎమ్మెల్యేలుగా చేసిన అభివృద్ధితోనే ముందుకు

కమ్యూనిస్టులు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. కొండిగారి రాములు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఈ ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేసి వ్యవసాయ కూలీలకు రైతులయ్యే అవకాశం కల్పించారు. మస్కు నర్సింహ సమయంలో.. తాగునీటి సమస్యకు స్వస్తి చెప్పడంతో పాటు నాగార్జునసాగర్ రోడ్డు విస్తరించడంలోనూ కీలక భూమిక పోషించారు. నాటి కమ్యూనిస్టులు చేసిన అభివృద్ధే తప్పా తర్వాత గెలిచిన కాంగ్రెస్, టిడిపి ఎమ్మెల్యేలు చేసిందేమీ లేదని ఇప్పటికీ జనం చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ సంక్షేమ పథకాల పేరుతో ప్రజల ముందుకు వెళుతున్నారు.

బీడు భూములకు సాగునీరు అందిస్తాం : సిపిఎం అభ్యర్థి పగడాల యాదయ్య

ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండాను గెలిపిస్తే కృష్ణా జలాలతో ఈ ప్రాంత బీడు భూములకు సాగు నీరు అందిస్తాం. అసైన్డ్ భూములపై పేదలకు హక్కు కల్పించేందుకు, పిఒటి భూములు పేదలకు దక్కే విధంగా చేస్తాం. మంచాల, యాచారం ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తాం. పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించి.. నిరుద్యోగ సమస్యలు పరిష్కారిస్తాం. గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.

రాయల్ ఓక్ 164 స్టోర్లకు విస్తరణ



హైదరాబాద్ : ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్ దేశంలో 164 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. నాచారంలో తమ కొత్త స్టోర్‌ను తెరవడం ద్వారా ఈ మార్క్‌కు చేరినట్లు పేర్కొంది. నూతన స్టోర్ ప్రారంభోత్సవంలో రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, ఎండి మథన్ సుబ్రమణ్యం, హోమ్ డెకర్ ఇరినా మోసెస్, తెలుగు రాష్ట్రాల హెడ్ నరేష్ పాల్గొన్నారు. దాదాపు 9 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ లివింగ్ రూమ్‌లు, బెడ్‌రూమ్‌లు, డైనింగ్ రూమ్‌లు విస్తృతమైన ఫర్నిచర్ కలెక్షన్‌ను అందుబాటులో ఉంటాయని ఆ సంస్థ తెలిపింది.